# పత్రికలో ప్రచురణ కొరకు తయారు చేసిన నివేదిక

## పత్రికా ప్రచురణార్థం

ఈ రోజు నవయుగ కవితా చక్రవర్తి, మధుర శ్రీనాథ మొ॥ ఎన్నో బిరుదులు పొందిన గుర్రం జాషువా వర్ధంతి సందర్భంగా కె.యస్.యన్ ప్రభుత్వ మహిళా కళాశాల తెలుగు విభాగం మరియు అనంతపురం తెలుగు భాషా సంరక్షణ సమితి సంయుక్తంగా సంస్మరణ సభను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రధాన వక్తగా కేంద్ర సాహిత్య అకాడమీ సభ్యులు, శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం తెలుగు విభాగంలో ఆచార్యులుగా పని చేసి పదవీ విరమణ పొందిన రాచపాళెం చంద్రశేఖర రెడ్డిగారు విచ్చేశారు. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డా॥ పి. శంకరయ్య సభాధ్యక్షత వహించారు. వారు మాట్లాడుతూ గొప్పవారి జీవిత చరిత్రలు, వారు చేసిన పనులు తెలుసుకోవడం ద్వారా విద్యార్థినులకు వారి జీవితంలో సమస్యలను ఎలా ఎదుర్కోవాలో తెలుస్తుందని అన్నారు. తెలుగుభాషా సంరక్షణ సమితి జిల్లా అధ్యక్షులు డా॥ బి. నారాయణగారు ముఖ్య అతిథిని సభకు పరిచయం చేశారు. జాషువా విశ్వమానవుడని, ఎటువంటి సరిహద్దులు ఆయనను నియంత్రించలేవని, ఆయన జీవితం, రచనలు సమాజంలో పాతుకుపోయిన మూఢనమ్మకాలను ఎదిరించడంలో ఆయన చూపిన తెగువ ఎందరికో ఆదర్శమని చెప్పాడు. ముఖ్య అతిథి మాట్లాడుతూ జాషువా రచనలను గురించి వాటిలో ఆయన అనుసరించిన సిద్ధాంతాలను గురించి వివరించారు. మనసమాజంలో కులతత్వం పాతుకుపోయిందని, దానిని నిర్మూలించడానికి, ఎదిరించడానికి జాషువా ఎంతో కృషి చేశాడని చెప్పారు. జాషువా సాహిత్యంలో ఎదిరించే తత్వం ఉందని, సమాజంలో జరుగుతున్న దుర్మార్గాలను ఎంతో ధైర్యంగా నిరసించాడని అన్నారు. రాజకీయాలలో జరుగుతున్న అవినీతిని ఆయన ఏనాడో గుర్తించాడని, తెల్లవాళ్ళనుండి సంపాదించుకున్న స్వతంత్రం కొన్నిరోజులకే పరతంత్రంగా మారిపోయిందని ఆవేదన పడ్డాడని వివరించాడు. ఆయన దేశాభిమానం, భాషా మమకారం గొప్పవని కొనియాడారు. స్త్రీలను తమ హక్కులకోసం పోరాడమని ఆయన ఏనాడో చెప్పాడని అన్నారు. అనంతరం కళాశాల తెలుగు విభాగం మరియు తెలుగు భాషా సంరక్షణ సమితి అతిథిని శాలువాతో సత్కరించారు. తెలుగు ఉపన్యాసకుడు బి. ప్రహ్లాద వందన సమర్పణతో చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు విభాగాధిపతి శ్రీమతి బి. హేమమాలిని, బి. ప్రహ్లాద కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా॥ కె.వి రమణ తెలుగు భాషా సంరక్షణ సమితి జిల్లా అధ్యక్షులు డా॥ బి. నారాయణ, జర్నలిజం ఉపన్యాసకురాలు బి. సునిత తదితరులు పాల్గొన్నారు.

కళాశాల ప్రిన్సిపల్ సంతకం

PRINCIPAL
KSN Govt. Degree College for Women
ANANTHAPURAMU - 515 001.

# సభా నిర్వహణకు అనుమతి పత్రము



20-9-2019,
అనంతపురము.

శ్రీ పి. శంకరయ్యగారు
ప్రిన్సిపల్,
కె.యస్.యన్ ప్రభుత్వ మహిళా కళాశాల
అనంతపురం

ఆర్యా!

విషయంః- గురజాడ జయంతి సందర్భంగా సభా నిర్వహణ - అనుమతి మంజూరు - గురించి

సెప్టెంబర్ 21 వ తేదీన గురజాడ అప్పారావు జయంతి సందర్భంగా కళాశాల తెలుగు విభాగం మరియు సాహితీ స్రవంతి అనంతపురం శాఖ సంయుక్తంగా **"గురజాడ సాహిత్యం - సమకాలీనత"** అనే అంశంపై ఒక సమావేశాన్ని మన కళాశాల ఆడిటోరియంలో మధ్యాహ్నం 3 గంటలకు ఏర్పాటు చేయాలని నిర్ణయించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సాహితీ స్రవంతి రాష్ట్ర కార్యదర్శి శ్రీ జంధ్యాల రఘుబాబు గారు ముఖ్య అతిథిగా, ప్రధాన వక్తగా వస్తున్నారు. ఈ సమావేశ నిర్వహణకు తమరు అనుమతించి సభాధ్యక్షులుగా వ్యవహరించవలెనని మనవి.

20-9-19

ధన్యవాదములతో,

**తెలుగు సంస్కృత విభాగములు**

బి. హేమమాలిని

డా॥ కె.కె.వి శర్మ
కె.యస్.యన్ ప్రభుత్వ మహిళా కళాశాల
అనంతపురము

# సభా నిర్వహణకు సంబంధించిన సర్క్యులర్


11

21.9.19

సర్క్యులర్

అనంతపురం

ఈరోజు అనగా 21.9.19న మధ్యాహ్నం మూడు గంటలకు కళాశాల ద్వితీయ భాషా విభాగములు మరియు సాహితీ ప్రవంతి అనంతపురం జిల్లా శాఖ సంయుక్తంగా గురజాడ 159వ జయంతిని పురస్కరించుకుని గురజాడ సాహిత్యం - సమకాలీనత అనే అంశంపై కళాశాల ఆడిటోరియంలో సమావేశాన్ని జరపాలని నిర్ణయించాము. కనుక విద్యార్థినులందరూ కార్యక్రమానికి వచ్చి విజయవంతం చేయవలసిందిగా మనవి. ఉపన్యాసకులకు కూడా ఇదే ఆహ్వానంగా భావించి కార్యక్రమానికి విచ్చేయవలసిందిగా మనవి.

21.9.19

ద్వితీయ భాషా విభాగములు

I BA

21/9/19

II B.Com

II BA (E.H.P)

(E.HJ)

C. Sulochana

MPC MPCS MECS

I BZC

II BA

II MPCS

II BA (CA)

II BA

# కె.యస్.యన్ ప్రభుత్వ మహిళా కళాశాల ద్వితీయ భాషా విభాగములు : అనంతపురము

మరియు

## సాహితీ స్రవంతి– అనంతపురము జిల్లా శాఖ

సంయుక్త నిర్వహణ

***"గురజాడ సాహిత్యం ~ సమకాలీనత"***

## సభా కార్యక్రమ ప్రణాళిక

| | | |
|---|---|---|
| ప్రార్థన | | |
| సభాధ్యక్షుని తొలి పలుకులు | : | ప్రిన్సిపల్ పి. శంకరయ్య గారు |
| కార్యక్రమ నిర్వహణోద్దేశ్యం | : | బి. హేమమాలిని |
| ముఖ్య అతిథి పరిచయం | : | డా॥యం.ప్రగతి, రసాయనశాస్త్ర ఉపన్యాసకురాలు |
| ముఖ్య అతిథి ప్రసంగం | : | శ్రీ జంధ్యాల రఘుబాబు గారు, సాహితీ స్రవంతి రాష్ట్ర కార్యదర్శి |
| గౌరవ అతిథి ప్రసంగం | : | డా॥ యం. ప్రగతి,రసాయనశాస్త్ర ఉపన్యాసకురాలు |
| విద్యార్థినుల ప్రసంగాలు | : | కుమారి పి. గీతాంజలి<br>కుమారి. యస్. మాబున్ని<br>కుమారి. యు. వినీల |
| విద్యార్థినులకు బహుమతి ప్రదానం | : | 1. వక్తృత్వం: ప్రథమ బహుమతి – వై.శ్వేత యం.పి.సి ద్వితీయ సంవత్సరము<br>ద్వితీయ బహుమతి – సి.నాగరత్న బీ.ఏ ప్రథమ సంవత్సరము<br>2. వ్యాసరచన: ప్రథమ బహుమతి – యస్.కావ్య బీకాం ద్వితీయ సంవత్సరం<br>ద్వితీయ బహుమతి – యస్. మాబున్ని, బీ.ఏ టీ.హెచ్.పి తృతీయ సంవత్సరము |
| వందన సమర్పణ | : | డా॥ బి. ప్రహ్లాద, తెలుగు ఉపన్యాసకులు |

# గురజాడ రచనలు – సమకాలీనత సభా నివేదిక

| | |
|---|---|
| కార్యక్రమం పేరు | – సంస్మరణ సభ |
| నిర్వహించిన సందర్భం | – గురజాడ జయంతి |
| నిర్వహించిన తేది | – 21-9-2019 |
| కార్యక్రమ నిర్వాహకులు | – ద్వితీయ భాషా విభాగాలు, సాహితీ స్రవంతి అనంతపురం శాఖ |
| పాలొన్న వారు | – కళాశాల ద్వితీయ సంవత్సరం బీఏ, బీయస్సీ విద్యార్థినులు, ఉపన్యాసక, ఉపన్యాసకేతర సభ్యులు |
| సభాధ్యక్షత | – కళాశాల ఉప ప్రధానోపన్యాసకులు డా॥ కె.వి. రమణ |
| ముఖ్య అతిథి | – శ్రీ జంధ్యాల రఘుబాబు, రాష్ట్ర కార్యదర్శి, సాహితీ స్రవంతి, డా॥ యం. ప్రగతి, జిల్లా అధ్యక్షులు, సాహితీ స్రవంతి |
| కార్యక్రమ నిర్వహణోద్దేశ్యం | – విద్యార్థినులకు గురజాడ రచనల గొప్పదనాన్ని,దార్శనికతను తెలియజేయడం. |

ఈరోజు గురజాడ 159 వ జన్మదినాన్ని పురస్కరించుకుని కె.యస్.యన్ ప్రభుత్వ మహిళా కళాశాల ద్వితీయ భాషా విభాగములు మరియు సాహితీ స్రవంతి అనంతపురం జిల్లా శాఖ సంయుక్తంగా కళాశాల ఆడిటోరియంలో మధ్యాహ్నం 3 గంటలకు **"గురజాడ రచనలు – సమకాలీనత"** అనే అంశంపై సాహితీ సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కళా శాల వైస్ ప్రిన్సిపల్ డా॥ కె.వి.రమణగారు సభాధ్యక్షతవహించారు. ముఖ్య అతిథిగా సాహితీ స్రవంతి రాష్ట్ర కార్యదర్శి శ్రీ జంధ్యాల రఘుబాబుగారు విచ్చేశారు. గౌరవ అతిథిగా ఆర్ట్స్ కళాశాలలో రసాయన శాస్త్ర విభాగంలో ఉపన్యాసకులుగా పనిచేస్తు న్న, అనంతపురం సాహితీ స్రవంతి అధ్యక్షులు డా॥ యం. ప్రగతి గారు వచ్చారు. కార్యక్రమం గురజాడ రచించిన దేశభక్తి గీతా లాపనతో ప్రారంభమయింది. వారు గురజాడ చేసిన సాహితీ సేవను గురించి, ఈనాటికి కూడా గురజాడ రచనల ఆవశ్యకతను గురించి ఉపన్యసించారు. ఈ సందర్భంగా కళాశాలలో నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ పోటీలలో గెలుపొందిన విద్యార్థినులకు తెలుగు విభాగం ముఖ్య అతిథుల చేతుల మీదుగా బహుమతులను అందజేసింది. కార్యక్రమం దేశమంటే మట్టికాదోయ్ గీతంతో ముగిసింది. ఈ కార్యక్రమంలో తెలుగు విభాగం ఉపన్యాసకులు శ్రీమతి బి. హేమమాలిని, బి. ప్రహ్లాద, ఇతర ఉపన్యాసకులు, విద్యార్థినులు పాలు పంచుకున్నారు.

కళాశాల ప్రిన్సిపల్ సంతకం

సభకు హాజరైన విద్యార్థినులు – పుష్పగుచ్ఛాలతో అతిథులను వేదికపైకి ఆహ్వానిస్తున్న విద్యార్థినులు – ప్రార్థనా గీతం ఆలపిస్తున్న డా॥ యం. ప్రగతి













సభనుద్దేశించి ప్రసంగిస్తున్న డా॥ కె.వి. రమణ – శ్రీ జంధ్యాల రఘుబాబు – డా॥ యం. ప్రగతి – శ్రీ బి. ప్రహ్లోద – కళాశాల విద్యార్థిని స్పందన – బహుమతుల ప్రదానం













# బహుమతుల ప్రదానం ~ బహుమతులు పొందిన విద్యార్థినులతో బృంద చిత్రం







# పత్రికా ప్రచురణ కొరకు తయారు చేసిన నివేదిక



21.9.17
అనంతపురం

పత్రికా ప్రచురణార్థం

ఈరోజు గురజాడ 159వ జన్మదినాన్ని పురస్కరించుకుని కె.యస్.యన్ ప్రభుత్వ మహిళా కళాశాల ద్వితీయ భాషా విభాగములు మరియు సాహితీస్రవంతి అనంతపురం జిల్లా శాఖ సంయుక్తంగా గురజాడ సాహిత్యం - సమకాలీనత అనే అంశంపై సాహిత్య సదస్సు జరిగింది. ఈ సదస్సుకు కళాశాల వైస్ ప్రిన్సిపల్ శ్రీ కె.వి. రమణ గారు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా సాహితీస్రవంతి రాష్ట్ర కార్యదర్శి శ్రీ జంధ్యాల రఘుబాబు గారు, గౌరవ అతిథిగా అనంతపురం ఆర్ట్స్ కళాశాల రసాయన శాస్త్ర ఉపన్యాసకులు, అనంతపురం సాహితీస్రవంతి అధ్యక్షులు డా॥ యం. ప్రగతి గారు పాల్గొన్నారు. వారు గురజాడ చేసిన సాహిత్యసేవను గురించి, గురజాడ సాహిత్య సార్వకాలికతను గురించి ప్రసంగించారు. అనంతరం ఈ సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు, పాల్గొన్న వారికి ప్రోత్సాహక బహుమతులు అందించారు. కార్యక్రమం 'దేశమంటే మట్టికాదోయ్' పాటతో ముగిసింది. ఈ కార్యక్రమంలో ద్వితీయ భాషా విభాగాలకు చెందిన బి. హేమమాలిని, కె. కృష్ణవేణి, బి. ప్రమోద, కె.కె.వి శర్మ పాల్గొన్నారు.

# పత్రికలలో వచ్చిన వార్తలు



సెయింట్ ఆన్స్ పాఠశాలలో..



మాట్లాడుతున్న ఉపప్రధానాచార్యులు రమణ

## గురజాడ.. వెలుగు జాడ

**అనంతపురం విద్య, న్యూస్‌టుడే:** తెలుగు జాతికి అడుగు జాడ గురజాడ అని పలువురు వక్తలు పేర్కొన్నారు. శనివారం అనంతపురంలోని కేఎస్ఆర్ జూనియర్ కళాశాల, ప్రభుత్వ పాఠశాల ప్రాంగణంలో మహాకవి గురజాడ అప్పారావు జయంతిని ఘనంగా నిర్వహించారు. ఐద్వా, ఎస్ఎఫ్ఐ, సాహితీ స్రవంతి ఆధ్వర్యంలో వేడుక జరిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు ర్యాలీ, మానవహారంతో అక్షర నివాళి అర్పించారు. వక్తలు మాట్లాడుతూ గురజాడ అప్పారావు సమాజాన్ని చైతన్యవంతం చేశారన్నారు. ఆయన రాసిన కన్యాశుల్కం నాటకం చిరస్థాయిగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కార్యదర్శి సావిత్రి, సీనియర్ రచయిత శాంతినారాయణ, మానవ హక్కుల వేదిక నాయకులు చంద్రశేఖర్, కవి ఏలూరి ఎంగన్న, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి రమేష్ పాల్గొన్నారు.

### మహనీయుల అడుగు జాడల్లో నడవాలి

విద్యార్థినులు మహనీయుల అడుగు జాడల్లో నడవాలని ఉపప్రధానాచార్యులు రమణ పేర్కొన్నారు. శనివారం కేఎస్ఎన్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో భాషా విభాగాలు, సాహితీ స్రవంతి ఆధ్వర్యంలో 'గురజాడ సాహిత్యం-సమకాలీనత' అనే అంశంపై సాహితీ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. సాహితీ స్రవంతి




గురజాడకు నివాళి అర్పిస్తున్న ప్రతినిధులు

రాష్ట్రకార్యదర్శి జంధ్యాల రఘుబాబు, ప్రగతి, హేమామాలిని, కృష్ణవేణి పాల్గొన్నారు.

### అభ్యుదయ కవితా పితామహుడు

**నందమూరినగర్:** ప్రముఖ రచయిత, హేతువాది, అభ్యుదయ కవితా పితామహుడు గురజాడ అప్పారావు అని ప్రధానోపాధ్యాయురాలు ఆల్ఫోన్సా పేర్కొన్నారు. గురజాడ అప్పారావు జయంతి సందర్భంగా అనంత గ్రామీణం కక్కలపల్లికాలనీ పంచాయతీలోని సెయింట్ ఆన్స్ పాఠశాలలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు నాటికను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గాయత్రి, సుజాత, భారతి, ప్రసన్న, వందన, హసీనా, శాంతి, ప్రవీణ్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాన

# ఉపాధ్యాయుల

# వేతనాల

# నిర్వహణ

# సంస్కృత భాషా దినోత్సవం

| | |
|---|---|
| కార్యక్రమం పేరు | - అతిథి ఉపన్యాసం, పురస్కార ప్రదానోత్సవం |
| నిర్వహించిన సందర్భం | - సంస్కృత భాషా వారోత్సవాలు |
| నిర్వహించిన తేది | - 24-08-2019 |
| కార్యక్రమ నిర్వాహకులు | - ద్వితీయ భాషా విభాగాలు, మాడుగుల - మడకశిర సాహితీ కుటుంబం, జగర్లపూడి ధార్మిక నిధి |
| పాలొన్న వారు | - కళాశాల విద్యార్థినులు, ఉపన్యాసక, ఉపన్యాసకేతర సభ్యులు |
| సభాధ్యక్షత | - కళాశాల ప్రధానోపన్యాసకులు డా॥ పి.శంకరయ్య, డా॥ మాడుగుల ప్రఫుల్ల |
| ముఖ్య అతిథి | - శ్రీమతి చౌడేశ్వరి గారు. జిల్లా అదనపు పోలీసు సూపరింటెండెంట్ |
| కార్యక్రమ నిర్వహణోద్దేశ్యం | - విద్యార్థినులకు సంస్కృతభాష విశిష్టతను, సంస్కృతి విశిష్టతను తెలియజేయడం |

సంస్కృత భాషా వారోత్సవాలను పురస్కరించుకుని ఈరోజు కె.యస్.యన్ ప్రభుత్వ మహిళా కళాశాలలో శ్రీ మాడుగుల-మడకశిర సాహితీ కుటుంబం మరియు కె.యస్.యన్ ప్రభుత్వ మహిళా కళాశాల తెలుగు,సంస్కృత విభాగాలు సంయుక్తంగా సంస్కృత భాషా దినోత్సవ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి కళాశాల ప్రిన్సిపల్ శ్రీ పి. శంకరయ్య గారు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా అనంతపురం జిల్లా అదనపు పోలీస్ సూపరింటెండెంట్ శ్రీమతి చౌడేశ్వరీ దేవిగారు, శ్రీ సత్య సాయి ఉన్నత విద్యా అధ్యయన సంస్థలో సహ ఆచార్యులుగా పనిచేస్తున్న డా॥ మాడుగుల ప్రఫుల్ల గారు విచ్చేశారు.సభా కార్యక్రమం జ్యోతి ప్రజ్వలన, ప్రార్థనతో ప్రారంభమయింది. సభాధ్యక్షులు మాట్లాడుతూ భాష ఏదైనా సరే దానిని గౌరవించాలని,భాషపై మమకారం పెంచుకోవాలని, కేవలం మార్కులకోసం కాకుండా విద్యార్థినులు భాషా జ్ఞానం పెంచుకోవడానికి భాషలను చదవాలని చెప్పారు. శ్రీమతి మాడుగుల ప్రఫుల్ల మాట్లాడుతూ సంస్కృతం జాతీయభాష అని, సంస్కృత దినోత్సవాలను కేవలం ఒకరోజు కాకుండా సంవత్సరమంతా జరుపుకోవచ్చునని చెప్పారు. ఈ సందర్భంగా భాషకు సంస్కృత భారతి సంస్థవారు చేస్తున్న కృషిని కొనియాడారు.సంస్కృతం నేర్చుకోవడంపై పట్టుదల ఉండాలని, సామాన్య వ్యవహారంలో సంస్కృతంలో మాట్లాడటానికి ప్రయత్నించాలని అన్నారు.

మరొక ముఖ్య అతిథిగా విచ్చేసిన చౌడేశ్వరీ దేవిగారు మాట్లాడుతూ సంస్కృతం అత్యంత ప్రాచీనమైన భాషఅని, సంస్కృతం నేర్చుకున్నవారు ఏ భాషనైనా సులభంగా నేర్చుకోగలరని అన్నారు. ప్రజలు సంపదలను కాకుండాతమ సంస్కృతీ సంప్రదాయాలను వారసత్వ సంపదగా తరువాతి తరాలకు అందించినప్పుడే భాష జీవవంతంగా నిలుస్తుందని అన్నారు. కళాశాల విద్యార్థినులు కుమారి నాగసులోచన, సౌజన్య, లలితప్రియ, సుధారాణి మొ॥ వారుసంస్కృత భాషా ప్రాశస్త్యాన్ని వివరించారు. ఈ సందర్భంగా శ్రీ మాడుగుల-మడరశిర సాహితీ కుటుంబం వారు సంస్కృత భాషా సాహిత్యాలకు విశేష సేవ చేసిన, చేస్తున్న హిందూపురానికి చెందిన విశ్రాంత సంస్కృత పండితులు బ్రహ్మశ్రీ. కె.బి నాగరాజ శర్మ గారిని శ్రీమతి దేశాయి గన్నమరాజు సంస్కృత భాషా పురస్కారంతో సత్కరించారు. అలాగే కళాశాల తరపున కేంద్రీయ విశ్వ విద్యాలయంలో సంస్కృత అధ్యాపకులుగా పనిచేస్తున్న శ్రీ కె. బి. మురళి గారికి సంస్కృత భాషా దినోత్సవ సత్కారం జరిగింది. అనంతరం ఈ సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన, ప్రహేళిక మొ॥పోటీలలో గెలుపొందిన విద్యార్థినులకు ముఖ్య అతిథులు మరియు కళాశాల ప్రిన్సిపల్ చేతుల మీదుగా బహుమానాలు అందజేశారు. చివరగా జగర్లపూడి శ్యామసుందర శాస్త్రిగారు వందనసమర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల తెలుగు విభాగానికి చెందిన బి. హేమమాలిని, బి. ప్రహ్లాద సాహితీ వేత్తలైన జగర్లపూడి శ్యామసుందర శాస్త్రి గొల్లాపిన్ని శేషాచలం మొ॥ వారు పాల్గొన్నారు.

కళాశాల ప్రిన్సిపల్ సంతకం

# సంస్కృత భాషా దినోత్సవ నిర్వహణకు అనుమతి పత్రము

23-8-2019,
అనంతపురము.

శ్రీ పి. శంకరయ్యగారు
ప్రిన్సిపల్,
కె.యస్.యన్ ప్రభుత్వ మహిళా కళాశాల
అనంతపురం

ఆర్యా!

విషయంః- సంస్కృత భాషా వారోత్సవాల సందర్భంగా కళాశాలలో సమావేశ నిర్వహణ
- అనుమతి మంజూరు - గురించి

శ్రావణ పౌర్ణమి సందర్భంగా ప్రతి సంవత్సరమూ నిర్వహించే సంస్కృత భాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని కళాశాల తెలుగు, సంస్కృత విభాగాలు మరియు మాడుగుల - మడకశిర సాహితీ కుటుంబం ఈనెల 24 వ తేదీన అంటే రేపు మధ్యాహ్నం 2గంటలకు కళాశాల ఆడిటోరియంలో సమావేశాన్ని నిర్వహించాలని నిర్ణయించడం జరిగింది. ఇందులో భాగంగా సంస్కృత పండితులైన బ్రహ్మశ్రీ కె.బి. నాగరాజ శర్మ గారికి శ్రీమతి దేశాయి గన్నమరాజు విజయలక్ష్మీ దేవి భాషా పురస్కారాన్ని ప్రదానం చేస్తారు. మన కళాశాల తరపున ప్రత్యేక ఆహ్వానితులుగా శ్రీ కె. మురళి గారు సంస్కృత భాషా దినోత్సవ సత్కారాన్ని అందుకుంటారు ఈ కార్యక్రమ నిర్వహణకు తమరు అనుమతించి, కార్యక్రమంలో విశిష్ట అతిథిగా వ్యవహరించమని మనవి చేస్తున్నాము.

23.8.19

ధన్యవాదములతో,

తెలుగు సంస్కృత విభాగములు
B. Hemamalini
బి. హేమమాలిని

డా॥ కె.కె.వి శర్మ
కె.యస్.యన్ ప్రభుత్వ మహిళా కళాశాల
అనంతపురము

# సంస్కృత భాషా దినోత్సవానికి సంబంధించిన సర్క్యులర్



23-8-2019

సర్క్యులర్

సంస్కృత భాషా దినోత్సవము.

రేపు అనగా 24-8-2019 న మన కళాశాల ఆడిటోరియంలో సంస్కృత భాషా దినోత్సవం జరుపుతున్నాము. ఈ కార్యక్రమానికి [illegible] శ్రీ [illegible] శాస్త్రి గారి [illegible] విభాగముల సంయుక్తంగా నిర్వహిస్తున్నాము. ప్రముఖ సంస్కృత పండితులు నాగనాథశర్మ గారు, మరియు [illegible] రానున్నారు [illegible]. వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థినులకు బహుమతి ప్రదానం ఉంటుంది. కావున ఉపాధ్యాయులు, విద్యార్థినులు అందరూ ఈ కార్యక్రమానికి విచ్చేసి జయప్రదం చేయవలసినదిగా కోరుచున్నాను.

కళాశాల [illegible]

# కార్యక్రమ ఆహ్వాన పత్రము మరియు కార్య నిర్వహణ ప్రణాళిక



'శ్రీ మాడుగుల-మడకశిర' సాహితీ కుటుంబం

కె.ఎస్.ఎన్.మహిళా డిగ్రీ కళాశాల, అనంతపురము



సంయుక్త ఆధ్వర్యంలో

**సంస్కృత భాషాదినోత్సవం**

**శ్రీమతి దేశాయి గన్నమరాజు విజయలక్ష్మి సంస్కృతి భాషా పురస్కార ప్రదానం**

-: ఆహ్వానము :-

వేదిక : కె.ఎస్.ఎన్.మహిళా డిగ్రీ కళాశాల, అనంతపురము

తేది : 24-08-2019, శనివారము, మధ్యాహ్నం 2-00 గం॥లకు

: అధ్యక్షులు :

డా॥ శ్రీమతి మాడుగుల ప్రఫుల్ల గారు

సహ ఆచార్యులు, శ్రీ సత్యసాయి ఉన్నత విద్యా అధ్యయన సంస్థ, అనంతపురము

: ముఖ్య అతిథులు :

శ్రీమతి చౌడేశ్వరి గారు, అదనపు పోలీసు సూపరింటెండెంట్, అనంతపురము

శ్రీ పి. శంకరయ్య గారు, ప్రధానాచార్యులు, కె.ఎస్.ఎన్. మహిళా డిగ్రీ కళాశాల, అనంతపురము

: పురస్కార గ్రహీత :

బ్రహ్మశ్రీ కె.వి. నాగరాజశర్మగారు, విశ్రాంత సంస్కృత పండితులు, హిందూపురము

: సంస్కృత భాషాభివృద్ధి సత్కార గ్రహీత :

శ్రీ కె. మురళి గారు, సంస్కృత అధ్యాపకులు, కేంద్రీయ విద్యాలయ, అనంతపురము

: కార్యక్రమము :







ఆహ్వానము, జ్యోతిప్రజ్వలన,

ప్రార్థన : శ్రీ కె.వి. మహీధరరావుగారు

: అధ్యక్షుల తొలిపలుకులు :

స్వాగతం : డా॥శ్రీ కె. కాశీవిశ్వేశ్వరశర్మగారు.

ప్రసంగం : సంస్కృత భాషా విశిష్టత

: కావ్యగానం : కళాశాల విద్యార్థినులు

ప్రసంగం : సంస్కృత సాహిత్య ప్రయోజనము

: **సన్మానం** :

పురస్కార గ్రహీత పరిచయము : శ్రీ నెరణికి జోస్యుల కృష్ణశాస్త్రి గారు

సత్కార గ్రహీత పరిచయము : డా॥శ్రీ కె. కాశీవిశ్వేశ్వరశర్మగారు.

సన్మానితుల స్పందన, బహుమతి ప్రదానం, జ్ఞాపికల ప్రదానం

: సంస్కృత భాషాగీతము :

వందన సమర్పణ : శ్రీమతి బి. హేమమాలిని గారు, తెలుగు శాఖాధ్యక్షులు

అభినందనలు : శ్రీ డి.జి.రఘునారాయణరావు, శ్రీమతి కాశిభట్ల మాధురి శ్రీధర్

సహకారము : జగర్లపూడి ధార్మికనిధి